ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాసం రామ్మూర్తి అన్నారు. సాధారణ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓలకు ఎన్నికల విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో సోమవారం మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం రెండురోజులు ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల వినియోగం, ఎన్నికల సామగ్రి వాడకం తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ అందించారు. ఈవీఎంలను వినియోగించే తీరును ఈవీఎంతో ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. రెండు రోజుల శిక్షణను సీరియస్‌గా తీసుకోవాలని,


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మూర్తి

ఎన్నికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా జరిగేలా పీఓలు, ఏపీఓలు అప్రమత్తంగా, బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లి, కొడవటూర్, కేసిరెడ్డిపల్లి, భోనకొల్లూర్, లక్ష్మాపూర్, బండనాగారం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలోనే ఈ ప్రాంతానికి దేవాదుల పైప్‌లైన్ తీసుకువచ్చి, రిజర్వాయర్లను నిర్మించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి


గ్యారంటీ కార్డు అందజేస్తున్న కొమ్మూరి

మహిపాల్‌రెడ్డి, మల్లం శ్రీనివాస్, బాల్నె రమేష్, నూకల మహేష్‌రెడ్డి, చిక్కుడు కృష్ణ, నూకల మహిపాల్‌రెడ్డి, జంగిలి స్వామి, ఆరేళ్ల భాస్కర్, కొల్ల నర్సిరెడ్డి, సవాదు నర్సమ్మ, నూకల బాల్‌రెడ్డి, చల్ల సురేందర్‌రెడ్డి, బాల్నె రాజేష్, చిరంజీవి, రాజేష్‌ఖన్నా, భూపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రమేష్‌రెడ్డి, చిక్కుడు మల్లేశం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీఎస్‌ఆర్‌టీసీ చైర్మన్‌ను కలిసిన నాయకులు



జనగామ: టీఎస్‌ఆర్‌టీసీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ సమన్వయకర్త గుజ్జ సంపత్ రెడ్డి, పట్టణ యూత్ ప్రెసిడెంట్ మిద్దె పాక లెనిన్, ఉల్లెంగల సందీప్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ జన సమితికి రాజీనామా



జనగామ: పట్టణానికి చెందిన తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకుడు ఆకుల సతీష్ కుమార్, ఆయన సతీమణి, మహిళా రాష్ట్ర నాయకురాలు రజని సోమవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్‌కు తమ రాజీనామా లేఖలను పంపించారు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు జేఏసీతో కలిసి కోదండరాంతో పని చేసినందుకు సంతోషంగా ఉందని అందులో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో క్రియాశీల సభ్యత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వ పదవులకు చేసిన రాజీనామాను అంగీకరించాలని వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి ఘన స్వాగతం



కొడకండ్ల: పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం తొలిసారి మండలానికి వచ్చిన మామిడాల యశస్వినిరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డితో వచ్చిన అభ్యర్థి యశస్వినిరెడ్డికి గిర్నితండా వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ విగ్రహానికి యశస్వినిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మధ్యాహ్నం కాంగ్రెస్‌లో సాయంత్రం బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్


సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న శ్రీరాములు

స్టేషన్‌ఘన్‌పూర్: బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి, మీదికొండ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీలో, సాయంత్రం బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన సంఘటన సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మీదికొండకు చెందిన శ్రీరాములు తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా, మీదికొండ సర్పంచ్‌గా పనిచేశారు. 2013 నుంచి 2018 వరకు సర్పంచ్‌గా పనిచేసిన ఆయన అనంతరం స్థానిక ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరి ప్రస్తుతం బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అయితే ఇటీవల పార్టీలో సొంత పార్టీ నేతలతో ఇబ్బందిగా ఉందని కాంగ్రెస్ నాయకులతో టచ్‌లో ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం గ్రామంలో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర.. శ్రీరాములు ఇంటికి వెళ్లారు. తన ఇంటిలోనే ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. కాగా, సోషల్‌మీడియా ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నియోజకవర్గ, మండల నాయకులు శ్రీరాములు ఇంటికి వెళ్లి నచ్చచెప్పారు. వారితో కలిసి హనుమకొండలోని బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం ఇంటికెళ్లిన ఆయన శ్రీహరి సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు.

కాంగ్రెస్‌లోనే ఉంటా..

ఈ విషయమై శ్రీరాములును సాక్షి సంప్రదించగా బీఆర్‌ఎస్ నాయకులు తమ ఇంటికి వచ్చి బలవంతపెట్టడంతో కడియం శ్రీహరి ఇంటికి వెళ్లానని, ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు.


కడియం శ్రీహరితో శ్రీరాములు

గీతకార్మికుల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం..


మాట్లాడుతున్న వెంకటమల్లయ్య

జఫర్‌గఢ్: గీతకార్మికుల హక్కుల కోసం ఉద్యమించనున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం రాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో వెంకటమల్లయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు గీత కార్మికులు తమ ఉపాధిని కోల్పోతున్నారన్నారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం నీరా తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాటి చెట్లు ఎక్కేందుకు గీత కార్మికులకు యంత్రాలను ఇవ్వాలన్నారు. గీత వృత్తి కార్మికులకు బీసీ కుల వృత్తిదారులకు ఇచ్చే విధంగా రూ. లక్ష ఇవ్వాలన్నారు. పింఛన్ సౌకర్యాన్ని రూ.5 వేలకు పెంచాలని కోరారు. నాయకులు నాయిని యాదగిరి, మెర్గు నర్సింగం, బైరి నాగరాజు, పట్టపురి కృష్ణ, దుద్దుల కొంరెల్లి, కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను విస్మరిస్తే ఆగమవుతారు

దేవరుప్పుల: బీఆర్‌ఎస్‌ను ప్రజలు విస్మరిస్తే ఆగమవుతారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం పర్వతగిరిలో బీఆర్‌ఎస్ నాయకుడు ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ చింత యాదగిరి, మండల నాయకుడు జోగు సోమనర్సయ్య, ఐలయ్య, ఐలుమల్లు, కళాకారుడు చింత పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పాలకుర్తి: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో పాటు ఇతర పార్టీలకు చెందిన 15 మంది ముఖ్యులు మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. కత్తుల భిక్షపతి ఆధ్వర్యంలో ఎడవెల్లి అంజయ్య, కత్తుల సోమయ్య బీఆర్‌ఎస్‌లో చేరారు.

మాజీ జెడ్పీటీసీ..

లింగాలఘణపురం: మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన మాజీ జెడ్పీటీసీ, టీడీపీ నాయకుడు గోసంగి శంకరయ్య సోమవారం కడియం శ్రీహరి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా దిశ సభ్యురాలు భాగ్యలక్ష్మి బీఆర్‌ఎస్ అభ్యర్థి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి విజయ్ పేర్కొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కాలర్‌షిప్‌లు అందక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనివల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం నాయకులు తేజశ్రీ, రాజేష్, హేమలత, నాగరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయ్

బాధిత కుటుంబానికి పరామర్శ

జనగామ: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చిగురు నవీన్ సోదరుడు అనిల్ మృతి చెందగా, ఆ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్‌తోపాటు తదితరులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

గులాబీ శ్రేణుల ఇంటింటి ప్రచారం

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. సోమవారం మండలంలోని లక్ష్మక్కపల్లి సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ, మండల ఇన్‌చార్జ్ భాను కిరణ్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్: బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం బీఆర్‌ఎస్ నాయకులు డివిజన్ కేంద్రంలో సోమవారం విస్తృత ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు 112వ బూత్‌లో కడియం గెలుపుకోసం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. పొన్నం నాగరాజు, నీల పరశురాములు, పొన్న రాజయ్య, కుంభం గణేష్, శేఖర్, అనీల్, నరేష్, సాయిరాజ్, కుమార్, అన్నమయ్య, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.


పాలకుర్తి: ప్రచారం చేస్తున్న నాయకులు

తిర్మలగిరి, కోతులబాదలో..

పాలకుర్తి: బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సర్పంచ్ నకీర్త యాకయ్య, ఎంపీటీసి యాకయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

జఫర్‌గఢ్: నిండు మనుసుతో ఆశీర్వదించి తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తిడుగు, సాగరం గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ తాను గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా పని చేశానని, ఎక్కడ అవినీతికి పాల్పడలేదని నీతి నిజాయితీతో పని చేశానన్నారు. ఈ సారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధిలో నియోజకవర్గ రూపురేఖలను మారుస్తానన్నారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు తదితరులు పాల్గొన్నారు.


జఫర్‌గఢ్: మాట్లాడుతున్న కడియం శ్రీహరి

కడియం గెలుపునకు కృషి చేయండి

చిల్పూరు: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు ముదిరాజ్‌లు కృషిచేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్ పిలుపునిచ్చారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ నీల రాజు, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గం ఇన్‌చార్జ్ అలుగు అశోక్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన ముదిరాజ్ లు బండ ప్రకాష్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

శ్రీహరికి ఎరుకల కులస్తుల మద్దతు

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి మండలంలోని ఎరుకల సంఘం నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం ఎరుకల కులసంఘం నాయకులు జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, జెడ్పీటీసీ బొల్లం అజయ్, మాజీ వైస్ చైర్మన్ మలక్కపురం లక్ష్మయ్యగౌడ్‌లతో కలిసి హనుమకొండలో కడియంను కలిసి మండల కేంద్రంలో ఎరుకల జీవనోపాధికి రెండు ఎకరాల భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తమ వినతికి కడియం సానుకూలంగా స్పందించడంతో పాటు తమ కులస్తుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజలందరూ నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ సట్ల రాజు అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఘన్‌పూర్ పోలీసుశాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని తాటికొండ, సముద్రాల గ్రామాల్లో సోమవారం ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ రాజు

విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహన

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని మోడల్, కస్తూర్బా పాఠశాలలో ఎస్సై మహేందర్ విద్యార్థులకు ఓటింగ్‌పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాళ్లు శ్రీకాంత్, స్వప్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటింగ్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్సైని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దాడి కేసులో రిమాండ్

రఘునాథపల్లి: మండలంలోని గిద్దబండతండాలో చేతికందిన వరి పంట కోసుకునేందుకు వరికోత యంత్రం వెళ్లేందుకు దారి విషయంలో ఏర్పడిన తగాదాలో ధీరావత్ వసూరామ్‌పై అదే తండాకు చెందిన ధీరావత్ రవి గొడ్డలితో దాడి చేసిన ఘటనపై రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చాగర్ల రఘుపతి సోమవారం తెలిపారు. రవి కోతకు వచ్చిన తన వరి పొలం కోసుకునేందుకు వసూరామ్ భూమి గుండా వరికోత యంత్రం వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో ఆగ్రహానికి గురైన రవి గొడ్డలితో వసూరామ్‌పై దాడి చేయడంతో వీపులో తీవ్ర గాయమైంది. వసూరామ్ ఫిర్యాదు మేరకు రవిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

భారీ మెజార్టీ కోసం పాటుపడుదాం..


మాట్లాడుతున్న దయాకర్

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడిన మంత్రి దయాకర్‌రావు అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందేలా కార్యకర్తలు పాటుపడాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కడవెండి, చిన్నమడూరుల లో బూత్ కమిటీ సమావేశాలను నిర్వహించి దిశ నిర్దేశాన్ని సూచించారు. పార్టీలో కొత్త, పాత, సీనియర్, జూనియర్ అనే భేదాభిప్రాయం లేకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. మండల సమన్వయకర్తలు పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మజార్, మండల ఇన్‌చార్జ్ మనోహర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

‘తెలంగాణ ద్రోహి కడియం శ్రీహరి’

స్టేషన్‌ఘన్‌పూర్: టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు హయాంలో అప్పటి మంత్రి కడియం శ్రీహరి ఊరూరా ఎన్‌కౌంటర్లు చేయించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని రాఘవాపూర్, మీదికొండ, కొత్తపల్లి గ్రామాల్లో చేపట్టిన ప్రచారంలో సింగపురం ఇందిర పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై, శ్రీహరిపై మండిపడ్డారు. ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, చేతిగుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. ఏఐసీసీ పరిశీలకులు చారులత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలు, మహిళల పక్షపాతియని, ఆడిన మాట తప్పని పార్టీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని, మహిళ అయిన ఇందిరను గెలిపించాలని ఆమె కోరారు. పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చేపూరి చిరంజీవి అన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న చిరంజీవి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరను సోమవారం ఘన్‌పూర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందిరకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తాను టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, అయితే పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, తన పూర్తి మద్దతు ఇందిరకు అందిస్తామన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఇందిర

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తాం..

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపునకు కృషిచేస్తామని గొల్లపల్లి వాసు అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, బీజేవైఎం మండల అధ్యక్షుడు వాసు, గాండ్ల రాజులు పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


జఫర్‌గఢ్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు


నర్మెట: మచ్చుపహాడ్‌లో.. సీసీ, ఏఈఓ


బచ్చన్నపేటలో.. ఏపీఎం నాగేశ్వర్

జఫర్‌గఢ్: మండలంలోని తిమ్మంపేట, తీగారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఆంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఆర్‌ఐ అనిల్‌బాబుతో పాటు మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి

నర్మెట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ సీసీ యాదగిరి అన్నారు. మండలంలోని మలక్కపేట, మచ్చుపహాడ్‌లలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. జై హనుమాన్, ఆదర్శ, సరస్వతి సంఘాల అధ్యక్షుడు తేజావత్ మౌనిక, కొంపల్లి సుజాత, గుండెల్లి సుమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఏఈఓలు తదితరుల పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

బచ్చన్నపేట: అన్నదాతలు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని ఐకేపీ ఏపీఎం నాగేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని బసిరెడ్డిపల్లి, నారాయణపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీసీలు తిరుమల, సత్యనారాయణ, కల్పన, మాధవి, లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాలకుర్తి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రవీందర్



పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సింగారం రవీందర్‌ను ఎంపిక చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. ఈ విషయమై రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టికెటు ఖరారు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

అవగాహన లేక అసత్య ప్రచారం

పాలకుర్తి: రాజకీయాలపై అవగాహన లేని కొందరు నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడ సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. కనీసం నియోజక వర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో కూడా తెలియని నేతలు ఉన్నారని చెప్పారు. ప్రజల్లో ఆదరాభిమానాలున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలకు ఎప్పటికీ దగ్గరగా ఉంటున్నాడని అన్నారు. నాయకులు జలగం నాగరాజు, గాదెపాక సాగర్, వంగాల అశోక్, జోగు కృష్ణ, తోకల శోభన్, రొడ్డ అరుణ్, ప్రణయ్, నవీన్, భాస్కర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రఘునాథపల్లి: షార్ట్ సర్క్యూట్‌తో మండల కేంద్రంలోని స్టేషన్ కాలనీ వెనుకాలి పూజారి ఇల్లు దగ్ధమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. శివాలయం పూజారి నందిగామ పురుషోత్తమశర్మ సాంబశివరావు కుటుంబ సభ్యులతో ఊరెళ్లారు. ఉదయం 11 గంటల సమయంలో పూజారి ఇంట్లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. స్థానికులు గుర్తించి పూజారికి సమాచారం ఇచ్చారు. స్థానికులతో కలిసి రెండు గంటల పాటు మంటలు ఆర్పివేసేందుకు శ్రమించగా అప్పటికే ఇంట్లో నిల్వ ఉన్న 8 క్వింటాళ్ల బియ్యంతో పాటు బీరువాలో ఉన్న దుస్తులు, రెండు తులాల బంగారం దగ్ధమైంది. ఘటనపై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు వ్యాపించినట్లుగా పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు పురుషోత్తమశర్మ సాంబశివరావు కోరుతున్నారు.